తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
05 మే 2025
పేజీలు : 8
Follow :



## గాలి వాన బీభత్సం, రైతన్న కంట కన్నీరు

**చిగురుమామిడి, మే 04 (జనంసాక్షి)** చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వరి ధాన్యం కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయి రైతన్నలకు కన్నీరే మిగిలింది, పలు గ్రామాలలో గాలి బీభత్సానికి ఇండ్లు, చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గాలివాన బీభత్సంతో నష్టపోయిన ప్రజలు ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వెలుమలు అన్ని రంగాల్లో
# ముందుండాలి

- వెలమల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- వెలమ పద్మనాయక కళ్యాణమంటప ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు




**ఎలిగేడు,మే 04(జనంసాక్షి) :**
వెలమలు అన్ని రంగాల్లో ముందుండాలని వెలమల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాదరావు అన్నారు.ఆదివారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో వెలమల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేసిన పద్మనాయక కల్యాణ మంటపాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వెలమలు రాజకీయ రంగంలో ఇంకా రాణించాలని, వెలుమలలో వెనుకబడి ఉన్న వారిని గుర్తించి వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాటుపడాలని సూచించారు.వెలమల సంక్షేమం మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమకారుల అంశంపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

**కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి. రామకృష్ణారావు**

వార్తా మెయిన్ పేజీలో

### అంతరించిపోతున్న
# కళలకు జీవం



వార్తా మెయిన్ పేజీలో

## హెల్మెట్ వాడినప్పుడే సురక్షితమైన ప్రయాణం

- యువకులు అమూల్యమైన ప్రాణాన్ని బలి చేసుకోవద్దు
- ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్



**ఎడపల్లి, మే 4 (జనంసాక్షి):**
యువకులు రోడ్డు ప్రమాదంలో చిన్నపాటి తప్పిదాలతో తమ అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని తద్వారా వారి కుటుంబంలో తీరని లోటు ఏర్పడుతుందని అందువల్ల యువకులు వాహన ప్రయాణంలో హెల్మెట్ ను తప్పక వినియోగించుకొని తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఎడపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కొండెంగల శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదివారం ఎడపల్లి మండలం అంబం( వై ) గ్రామానికి చెందిన బోయిడి సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన జ్ఞాపకార్థం గ్రామానికి చెందిన పి లక్ష్మణ్ ( పీఎంపి ) ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామానికి చెందిన బోయిడి సందీప్ యువకుడు ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలిగేవాడని ఆయన అన్నారు. అయితే చిన్నపాటి తప్పిదంతో రోడ్డు ప్రమాదంలో బోయిడి సందీప్ చనిపోవడం ప్రతీ ఒక్కరిని కలచివేసిందని, ఆయన జ్ఞాపకార్థం యువకులు క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం అభినందనీయమన్నారు. యువకులు ప్రయాణించేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని తద్వారా తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. జీవితం ఎంతో విలువ అయిందని యువకులు ఉడుకు రక్తంలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా తమ గమ్యం వైపు ముందుకు సాగాలని ఆయన కోరారు. యువకులు వాహనాలపై ప్రయాణించినప్పుడు తమ కుటుంబ సభ్యులను గుర్తుకు పెట్టుకుని వాహనాలు నడిపించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా బోయిడి సందీప్ జ్ఞాపకార్థం క్రికెట్ పోటీల్లో నిర్వహించిన యువకులను అభినందించడంతో పాటు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పరుస సుమన్, పి లక్ష్మణ్ ( పీఎంపీ ), ఎంబరి ప్రసాద్, కొండెంగల ప్రవీణ్, గోపరి శ్రీనివాస్ లతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు టోర్నమెంట్ కు వచ్చిన యువకులకు, క్రీడాకారులకు అల్పాహారంగా కిచిడీని అందించారు.

# అక్రమంగా ఉంటున్న పాకిస్తానీయులపై కార్డన్ సెర్చ్ చేపట్టాలి

**-వెళ్ళిపోకుంటే తన్ని తరిమేస్తాం**

**-పాకిస్తాన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి**



పెద్దపల్లి,మే 04(జనంసాక్షి) :
దేశంలో అక్రమంగా ఉంటున్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకుజిల్లాకేంద్రంలోని కమాన్ చౌరాస్తా వద్ద పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ మాట్లాడుతూ, కాశ్మీర్లోని పహల్గాములో ముస్లిం ఉగ్రవాదులు హిందువులను టార్గెట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకొని పాకిస్తాన్ జాతీయులకు వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. ఏప్రిల్ 27నుండి ఈ నిబందన అమల్లోకి వచ్చిందన్న వారు పర్యాటక, వ్యాపార, ఇతర అన్నిరకాల వీసాలు కలిగిన వారు వెల్లిపోవాలని సూచించారు. దేశంలో పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని, అనధికారికంగా ఉన్న వారిని కార్డన్ సెర్చ్ చేపట్టి, అక్రంగా ఉంటున్న వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పోలీసులను కోరారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, రాజాం మహంత కృష్ణ, కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, పడాల శ్రీధర్, గుడ్ల సతీష్, పడాల శ్రీను, మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి, మోడీ సతీష్, వేణు, మధుకర్, అంజి, శివసాయి, సురేందర్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## వెలుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని వారు స్పష్టం చేశారు. అన్ని గ్రామాలలో వెలమల పద్మనాయక కల్యాణ మంటప నిర్మాణాలకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే విజయరమణారావును ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ను, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావును పలువురు వెలమ సంఘం నాయకులు ఘనంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులుదుగ్యాల సంతోష్ రావు తో పాటు వెల్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడిపై ఆర్ఎస్ఎస్ దాడి హేయమైన చర్య

పెద్దపల్లి,మే 04(జనంసాక్షి) :
ముజాఫర్ నగర్ లో రైతునాయకుడు రాకేష్ తికాయత్ పై ఆర్ ఎస్ ఎస్ శక్తులు చేసిన దాడిని రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.ఈనెల 2న ముజాఫర్ నగర్లో జరిగిన ర్యాలీలో మతోన్మాద శక్తులు ప్రవేశించి గంధరగోళం సృష్టించాయని తెలంగాణ రైతు కూలి సంఘమ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పటోళ్ల నాగిరెడ్డి, వెల్తురు సదానందం ఆరోపించారు.ర్యాలీ అనంతరం సభలో రాకేష్ తికాయత్ ప్రసంగించాల్సి ఉండగా, ఇదే అదునుగా దాడికి ఆర్ ఎస్ ఎస్ శక్తులు ప్లాన్ చేసుకున్నాయని విమర్శించారు. దేశంలో మైనార్టీలపై దాడులకు పాల్పడుతూ దేశ సమగ్రతను విచ్చిన్నం చేస్తున్న సంఘ్ పరివార్ తమ కుట్రలకు రైతంగాన్ని, రైతు పోరాటనాయకులను సైతం వదలడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నాయకుడు రాకేష్ తికాయత్ పై జరిగిన దాడిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దాడులతో, రైతు నాయకులను, రైతంగా పోరాటాలను నిర్వీర్యం చేస్తామనుకోవడం మోడీ అవివేకమని స్పష్టం చేశారు.

# రాష్ట్రస్థాయి ఉద్యోగ సదస్సు లో  పాల్గొన్న ఉద్యోగ జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్




పెద్దపల్లి,మే 04(జనంసాక్షి) :
హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర ఉద్యోగ సదస్సు నిర్వహించారు.ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ కష్టపడి పని చేస్తూ ఈ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావటానికి కష్టపడి పని చేస్తున్నారు,ఇలాంటి సందర్భంలో ఉద్యోగులకు సంబంధించినటువంటి చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయి ఆ సమస్యలు పరిష్కరించకపోవడం ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతింటున్నది రాబోయే రోజుల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే ఉద్యమం తప్పదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వానికి అండగా ఉంటూనే ఉద్యోగుల సమస్యల కోసం ఉద్యమిస్తామని తెలిపారు. ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు రాబోయే రోజుల్లో రాష్ట్ర జేఏసీ ఇచ్చే కార్యక్రమాలను ఉద్యోగుల్లోకి తీసుకెళ్లి ఉద్యమం చేస్తామని తెలిపారు 1)ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలి2) ఉద్యోగులకు రావలసిన ఐదు డి ఎలను వెంటనే చెల్లించాలి 3) కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి 4) పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పిఆర్సి ని 51% కూడిన ఫిట్మెంట్ ను ప్రకటిస్తూ అమలు చేయాలి 5) ఎంప్లాయిస్ కు సంబంధించిన ( ఈ హెచ్ ఎస్) అమలు చేస్తూ ఉద్యోగులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలి.6) టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలి 7) అంగన్వాడీ టీచర్లకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలి 8) కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల శాఖ అధ్యక్షులు తూము రవీందర్ (టీఎన్జీవోఎస్) కార్యదర్శి సత్యానారాయణ (టి జీవో) కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి,ఎడ్ల కొమురయ్య, శంకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో పర్సనల్ అధికారుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**యైటింక్లయిన్ కాలని మే 04 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో పర్సనల్ అధికారుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, ఐ. సత్యం, బేతిచంద్రయ్యలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఏరియా జిఎం ఆఫీసులో పర్సనల్ అధికారుల కొరతతో కార్మికులకు రావలసిన ప్రయోజనాల విషయంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఐదుగురు అధికారులు పర్సనల్ విభాగంలో ఉన్న పరిస్థితులలో ఇద్దరు అధికారులు మాత్రమే ఉన్నారని దీంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. గతంలో ఇటువంటి ఒత్తిడి పరిస్థితుల్లోనే ఓసీపీ-3 సంక్షేమాధికారి రాజు గుండెపోటుతో మరణించడం జరిగిందని, అదే విధంగా జూనియర్ సంక్షేమాధికారి ఒత్తిడికి గురై క్యాంటీన్లోనే పడిపోవడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో పూర్తిస్థాయి అధికారులను వెంటనే నియమించాలని సింగరేణి యాజమాన్యాన్ని టీబీజీకెఎస్ తరుపున కోరుతున్నామన్నారు.

## నిరుపేదలకు అమృత కలశాలలు పంపిణీ



**యైటింక్లయిన్ కాలని మే 04 (జనంసాక్షి) :**
పట్టణములోని శ్రీసత్యసాయి ఆలయ కమిటీ కన్వీనర్, నూక రమేష్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆదివారం రాత్రి అమృత కలశాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిత్యావసర సరుకులతోపాటు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మొదటి ఆదివారం 15మంది నిరుపేదలను గుర్తించి వారికి సరుకులను అందజేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవలు చేయడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. మానవ సేవే మాధవ సేయని సత్యసాయి చెప్పిన సూక్తులను ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుగ్గాజీ, మహేందర్ రెడ్డి, సీతారాం, సమ్మయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## మతం పేరుతో మారణహోమం సృష్టిస్తే సహించం

### భీమా కోరేగావ్ సేనా అధ్యక్షుడు ఇరికి మహేష్

యైటింక్లయిన్ కాలని మే 04 (జనంసాక్షి) :
మతం పేరుతో మరణంహోమం సృష్టిసే సహించబోమని భీమా కోరేగావ్ సేన అధ్యక్షుడు ఇరికి మహేష్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. చేర్యాల మండలలోని వెచగిరి గ్రామం ఎల్లవాస్నగర్కు చెందిన దళిత యువకుడు అజమ్ను కట్టివేసి కొట్టి బట్టలు విప్పి ఊరేగించిన సంఘటనపై శనివారం విచారణ జరిపి, వేరే గ్రామానికి చెందిన బీజేపీ, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు అజయ్పై దాడి చేసి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బట్టలు విప్పి దాడి చేశారన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడి చేస్తే సహించేది లేదు. ఇటీవల కాలంలో కులం, మతం, పేరుతో ఎస్సీ, ఎస్టీ పై దాడులు చేస్తున్నారన్నారు. దళితుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాడిపెల్లి సాగర్, చొప్పరి సారయ్య, ఇరికి రాజేశ్వరి, ముజీమోదిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోతారంలో ముందస్తు బడిబాట



**కథలాపూర్, మే 4,(జనంసాక్షి) :**కథలాపూర్ మండలంలోని ఆదివారం రోజు పీ ఎం శ్రీ ప్రాధమిక పాఠశాల పోతారం మరియు జెడ్ పి హెచ్ ఎస్ పోతారంలో గ్రామ పెద్దలు,కుల పెద్దలు,మహిళా సంఘ సభ్యులు అందరూ ముందస్తు బడిబాటలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అందుబాటులో మంచి విద్య ఉండగా ప్రైవేటు పాఠశాలలకు పంపి అనవసరమైన ఆర్థికభారం కలిగించుకోవద్దని అందరం కూడా ప్రభుత్వ పాఠశాలకే మన పిల్లలను పంపుదాం,అని ఏకగ్రీవంగా తీర్మాణించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటి వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పులి శిరీష హరి ప్రసాద్, మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, ఏపిపిసి చైర్మన్ లావణ్య, వివో ఏ. పోగుల తిరుమాల, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నరహరి, పిఎస్‌హెచ్‌మ్ శ్రీనివాస్, ఉపాద్యాయులు, గ్రామస్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో భగీరథ మహర్షి జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4 (జనంసాక్షి) :** శనివారం నాడు భగీరథ మహర్షి జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, అడిషనల్ కలెక్టర్ వి విక్టర్ భగీరథ మహర్షి చిత్ర పటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. తరువాత సాగర నాయకులు మాట్లాడుతూ భగీరథ మహర్షి గొప్ప యోగి అని ప్రజల సంక్షేమం కోసం దివి నుండి గంగను భువికి తీసుకురావడం జరిగిందని తెలియ చేసారు. రాష్ట్రప్రభుత్వం ఈ కార్యక్రమం అధికారికంగా నిర్వహించడం జరిగినది. గౌరవ అడిషనల్ కలెక్టరు మాట్లాడుతూ భగీరథ మహర్షి బహుజనుల కోసం యాగం చేసి ఎంతో కష్టపడి గంగను దివి నుండి భువికి తీసుకువచ్చి ప్రజల దాహార్తి తీర్చిన మహాముని అని పేర్కొన్నారు. మరియు వారు చూపిన బాటలో అందరూ నడవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరు విక్టర్ మరియు బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి చక్రధర్, సగర ఉప్పర సంఘం జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బంజేపల్లివార్ హన్మాండ్లు. ఎస్. మధు ఎస్ నరేష్ బీసీ నాయకుడు, సిహెచ్ హన్మాండ్లు వసంతి, గృహ సంక్షేమ అధికారులు నరేష్, పవన్, రాజేశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి జాతర మహోత్సవం

- ప్రత్యేక పుజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు



**ఇబ్రహీంపట్నం, మే 4,(జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మపుర్ గ్రామంలో అదివారం గంగపుత్ర సంఘం అధ్వర్యంలో శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి జాతర మహొత్సవం జరిగింది. జతర మహొత్సవంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పుజ కార్యక్రమలలో పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించారు.అనతరం గంఖపుత్ర సంఘ సభ్యులు కృష్ణారావును శాలువా పులమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్, ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి ,బుస రాజేష్, లోక నరేందర్ రెడ్డి, గంగ నర్సయ్య, రాజేందర్, జితేందర్ ,మల్లేష్ ,మోహన్, అనిల్, నర్సయ్య గంగపుత్ర సంగం పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# వల్లపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**వీణవంక మే 4 (జనంసాక్షి) :** వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. గౌడ కులస్తులు మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పుచప్పుల మధ్య ఆనందోత్సల మధ్య బోనాలను ఘనంగా నిర్వహించారు అనంతరం గౌడ సంఘం కులస్తులు మాట్లాడుతూ సోమవారం జరగబోయే కార్యక్రమానికి గ్రామంలో ముందుగా జరగబోయే శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కళ్యాణ మహొత్సవం జరుగుతుంది. ఆదివారం వల్లభాపూర్ గౌడ గీత కార్మికులందరూ పోచమ్మ బోనాలను ఘనంగాజరుపుకోవడం జరిగింది. గీత కార్మికులందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ పై కార్యక్రమాలను చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల సమ్మయ్య, ఉపాధ్యక్షులు పల్లె స్వామి,దొమ్మటి రాజమల్లు,తాళ్ల పెల్లి సమ్మయ్య, మోటపోతుల లక్ష్మయ్య, బుర్ర రాములు, తాళ్ల పెల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మహేందర్,దొమ్మటి శ్రీనివాస్, రావుల రాజు,కొయ్యడ సదానందం, దోమ్మటి రాజు,మోట పోతుల సమ్మయ్య, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, దొమ్మటి మధుసూదన్, గీత కార్మికులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# భగీరథుడి అడుగు జాడల్లో సగరులు నడవాలి

- సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్



**వీణవంక మే 4 (జనంసాక్షి) :** వీణవంక ప్రతీ ఒక్కరూ భగీరథుడి అడుగు జాడల్లో నడవాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర అన్నారు. వీణవంక మండలంలోని శ్రీరాముల పేట, కొత్తపల్లి, రెడ్డిపల్లి, వల్బాపూర్ గ్రామాల్లో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భగీరథ మహర్షి చిత్రపటం పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగరులు భగీరథమహర్షి వలే కఠోర శ్రమచేస్తున్నారని, ఇప్పుడిప్పుడే ప్రభుత్వం నుండి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సగర భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఆత్మగౌరవ ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర,జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి, మండల అధ్యక్షుడు గుంటి అశోక్, ఆయా గ్రామాల నాయకులు దేవునూరి రాజేందర్, కుర్మిండ్ల మల్లయ్య, దేవునూరి రఘు, గుంటి రాజయ్య, గుంటి తిరుపతి, బొడిపెల్లి శ్రీనివాస్, పొడపత్రపు సారయ్య, బొడిపెల్లి రవీందర్, గుంటి శ్రీనివాస్,కట్ట శ్రీనివాస్,కట్ట మల్లేష్, కుర్మిండ్ల స్వామి, ఏరుకొండ సమ్మయ్య, నలుబాల కుమారస్వామి, నలుబాల మధు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివలయ ప్రతిష్ట

- విగ్రహలకు ప్రాణప్రతిష్ఠ,ధ్వజస్తపాన
- యజ్ఞ పుర్ణహూతి ,భక్తులకు అన్నప్రసాధ వితరణ
- ప్రత్యేక పుజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు,భక్తులు



**ఇబ్రహీంపట్నం, మే 4,(జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని గోదవరి నదితిరంలోని రత్నాలమడుగు పుష్కర ఘాట్‌లో వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఎర్పాటు చేసిన శివలయంలో అదివారం అలయంలో గణపతి, అన్నపూర్ణ దేవి,నాంగేంద్రుడు, సుర్యభగవనుడు, నంది, శివలింగంతో పాటు గరుడప్రతిష్ఠపనలు విగ్రహలకు ఖానాపూర్ యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సంహముర్తి చార్యులు, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులుల అధ్వర్యంలో యజ్ఞం జరిగింది. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్ని ప్రత్యేక పుజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాధ వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెళ్ళి గంగారెడ్డి, ఉపధ్యక్షుడు గోడిసెల భుమేష్,కోశాధికారి పుప్పాల నరేంధర్,రాపర్తి దేవేంధర్, అంకతి రాజన్న, గాందరి శ్రీకాంత్, నునే సంతోష్,సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,నాయకులు దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, ఇబ్రహింపట్నం ఎఓ అకురాజ్ కుమార్,మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, నాంపల్లి వెంకటాద్రి, మహిళలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామివారి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలతో కలిసి ఆలయంలో గణపతిపూజ 54 ప్రత్యేక కలశములు ఏర్పాటు చేసి దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకము దత్తహెూమం నిర్వహించారు. దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అలాగే ప్రజలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, అలాగే సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నారు. వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు.

# కౌలు రైతు రాజేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**జమ్మికుంట, మే 4 (జనంసాక్షి):** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన బొరాల రాజేందర్ అనే కౌలు రైతు అప్పుల బాధతో నవంబర్ 29 2024 నాడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. బోరాల రాజేందర్ కొంత భూమిని కౌలు తీసుకొని పత్తి సాగు చేసి పంట దిగుబడి రాకపోవడం వలన 10 లక్షల వరకు అప్పులు అయినాడు. తెచ్చిన అప్పుతీర్చే మార్గం లేకపురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు, కూతురు, కొడుకు ఉన్నారు. ఆరె కులం, అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక తరఫున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/-లు ఆర్థిక సహాయంతో పాడి గేదెను కొని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య గారలు సమన్వయ కర్తలుగా వ్యవహరించగా, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులుగా కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య, వెంకటేష్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం





**శంకరపట్నం మే04 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ఆంగ్ల మాధ్యమంలో 40సీట్లు, ఇంటర్లో ఎంపీసీ, బైపీసీ, గ్రూపులలో ఒక్కో దానిలో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా పాఠశాలకు విచ్చేసి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ పెర్కొన్నారు.

# జనగామ మండల బిజెపి అధ్యక్షునిగా భూమయ్య

**గోదావరిఖని, (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రభారీలతో కలసి "సంస్థాగత సంరచన జిల్లాస్థాయి వర్క్‌షాప్" కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పెద్దపల్లిలోని ప్రైవేట్ బంకెట్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోనేటి అంజు కుమార్ రెడ్డి (నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు), ఎర్రవెల్లి రఘునాథ్ (జిల్లా సంస్థాగత సంరచన ప్రభారీ), కర్రే సురేందర్ రెడ్డి (పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు), కందుల సంధ్యారాణి (రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్) హాజరై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ వ్యూహాత్మకంగా కార్యకర్తల శిక్షణ, సంస్థాగత పరిపక్వత, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఓటర్లతో బంధాన్ని బలపర్చే దిశగా సాగుతున్నదని తెలిపారు. కొత్తగా నియమితులైన మండల అధ్యక్షులు పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యమని, సమిష్టిగా కృషి చేస్తే వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం సులభమవుతుందన్నారు. సభ అనంతరం జిల్లాలోని పలు మండలాలకు నూతన మండల అధ్యక్షులను నియమించడం జరిగింది. రామగుండం నియోజకవర్గం జనగామ మండల అధ్యక్షులుగా గుండబోయిన భూమయ్య, పాలకుర్తి మండల అధ్యక్షులుగా మేర్గు నరేష్‌గౌడ్ ,లక్ష్మీనగర్ మండల అధ్యక్షులుగా ఊరగొండ అపర్ణను నియమించారు. ఈ నియామకాలతో బీజేపీ పల్లె నుంచి పట్టణం వరకూ బీజేపీ మరింత బలపడుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. జనగామ మండల అధ్యక్షునిగా నామీద నమ్మకంతో రెండవసారి నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, రామగుండం అసెంబ్లీ ఇంచార్జ కందుల సంధ్యారాణికి భూమయ్య ధన్యవాదాలు తెలిపారు.



# రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

- మే 5 నుండి జూన్ 13 వరకు రైతులకు అవగాహన




**నాగిరెడ్డిపేట్, మే 4 (జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మెరుగైన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వానాకాలం సాగు రైతులను సమయాతం చేసేందుకు రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు మే ఐదు నుండి జూన్ 13 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమం చేపట్టనుంది. దీనిలో భాగంగా ఏరువాక కేంద్రం మాల్తుమ్మెద శాస్త్రవేత్తల బృందం కామారెడ్డి జిల్లాలో గల 6 గ్రామాలలో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయశాఖ అధికారుల సమన్వయంలో వివరించడం జరుగుతుంది. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా యూరియా వాడకం తగ్గించడం, రసాయనాలను అవసరాల మేరకు వినియోగించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం ఖరీఫ్లో రైతులు ఉపయోగించే విత్తనాలు కొనేటప్పుడు రసీదులను భద్రపరచుకోవడం వివిధ పంటల్లో సాగునీటిని ఆదాచేసే అవసరమైన పరిజ్ఞానాన్ని ప్రత్యామ్నాయ పంటలు వేయాలని, చెట్లను పెంచుకోవడం వంటి అంశాలపై శాస్త్రవేత్తల బృందం వివరించనుందని, దాంట్లో భాగంగా కామారెడ్డి జిల్లాలో మొదటగా ఈ నెల 8వ రోజున ఎర్రపాడు రైతు వేదికలో రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆతర్వాత మోతే, లింగాపూర్,అడ్లూరు ఎల్లారెడ్డి, పోచారం, గోర్గల్, గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని ఏరువాక కేంద్రం మాల్తుమ్మెద కోఆర్డినేటర్ అనిల్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన లెంకల చెంద్రయ్య, సుంకరి రమేష్ లకు చెందిన రెండు గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన బర్రెలు విద్యుత్ తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాయి. విద్యుత్ వైర్లు తెగిపోయాయని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని రైతులు వాపోయారు. పాడి గేదెలు మృతి చెందడంతో ఒక్కో రైతు సుమారు రూ. 50 వేల వరకు నష్టపోయారని, బాదితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా పసుపులేటి గోపి కిషన్



**బోధన్, మే 4 (జనంసాక్షి) :** బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షులుగా పసుపులేటి గోపి కిషన్‌ను నియమిస్తూ మంగళవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బోధన పట్టణ బిజెపి అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ, బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షత బాధ్యతలు ఇచ్చిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, రంగారావు, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారీ, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు నాపై నమ్మకం ఉంచి నాకు పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అహర్నిశలు శ్రమించి బోధన్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ జెండా ఎగిరే వరకు కృషి చేస్తానని, ఎంపి అరవింద్, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బోధన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామారావు అందించిన విప్లవ స్ఫూర్తితో

- విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం




**గోదావరిఖని, (జనంసాక్షి) :** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ. పెద్దపెల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో కామ్రేడ్ అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో లిసిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అరుణోదయ రామారావు విప్లవ సాంస్కృతిక రంగానికి అందించిన సేవలు మరువలేనివని తన అంకిత భావం విప్లవ సాంస్కృతిక రంగంలో పనిచేసే ప్రతి కళాకారునికి ఆదర్శప్రాయం అన్నారు. తన ఆచరణ అంకుటీత దీక్ష ఎల్లవేళలా ఆచరణ నియమని తన ఆశయాలను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. పాలకవర్గాలు హిందూ ఫాసిస్టు మూకలు ప్రజల పై సాంస్కృతిక దాడికి పాలు పడుతున్న ఈ తరుణంలో రామారావు లేని లోటును పూడ్చవలసిన బాధ్యత విప్లవ సాంస్కృతిక రంగం పైన ఎంతో ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ శక్తులు సాగిస్తున్న ఫాసిస్టు దాడిని సాంస్కృతికంగా ప్రజలు ప్రతిఘటించాల్సిన కర్తవ్యంలో రామారావు 6వ వర్ధంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ సమయంలో విప్లవ శక్తులు సాంస్కృతికంగా ఫాసిస్టు దాడిని ఎదుర్కోవడం చాలా ముఖ్యమైన తక్షణ కర్తవ్యం అని విప్లవోద్యమాన్ని ముఖ్యంగా మతోన్మాద పాసిజాన్ని నిలువరించే దిశగా విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేయడమే అరుణోదయ రామారావుకు నిజమైన నివాళులని అన్నారు. ఈ వర్ధంతి సభలో అరుణోదయ ,ఐఎఫ్‌టియు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులకు బి. అశోక్, ఈ రామకృష్ణ, ఐ. రాజేశం, జి మల్లేశం, కొండ్ర మొగిలి, తోట్ల రాయమల్లు, పెరక మండయ్య, దాసరి నరసయ్య, చంద్రయ్య, శేఖర్, నారాయణ, తిరుపతి, ఎన్ సీ బాబు, దుర్గం పోచయ్య, కిరణ్, వెంకటేష్, శ్రీనివాస్, తిరుపతి.తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం



**గోదావరిఖని, (జనంసాక్షి) :** స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో వాకర్స్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో నివసిస్తూ బట్టల దుకాణంలో సుమాస్తాగా వృత్తిని నిర్వహిస్తూ సుమారు 5 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న శశి ప్రసాద్ తను రెండు కిడ్నీలు చెడిపోయి చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో తనకున్నటువంటి ప్రాబ్లమ్స్ అంజనిపుత్ర ఎస్టేట్స్ డైరెక్టర్ కుంట కుమార్, అతని టీము సభ్యులు చైర్మన్ గుర్రాల శ్రీధర్‌కి వివరించగా తన వంతుగా 10000 వేల రూపాయలు ఆర్థిక సాయంచేయడం జరిగింది. అంజనిపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ అండ్ ఎండికు వాకర్స్ బృందం తరఫున దన్యవాదములు తెలియజేశారు.

# 6న కామారెడ్డిలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 4 (జనంసాక్షి) :** తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశం 6న మంగళవారం కామారెడ్డిలో నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గఫూర్ శిక్షక్.అల్లి మోహన్ రాజ్‌లు తెలిపారు. కర్షక్ బిఈడి కళాశాలలో ఉదయం 10:30 నుండి రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండి మల్లారెడ్డి బూర్ల వెంకటేశ్వర్లు ప్రముఖ కవులు రచయితలు హాజరవుతారని తెరవే రాష్ట్ర కార్యవర్గం పలు తీర్మానాలు ప్రకటిస్తుందని తెరవే బాధ్యులు సకాలంలో విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సైదాపూర్‌ను డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడంలో అందరు భాగస్వాములు కావాలి

- కొత్త తిరుపతి రెడ్డి సొసైటి చైర్మన్ వెన్కెపల్లి



**సైదాపూర్ మే 4( జనంసాక్షి) :** డ్రగ్స్ నిర్మూలన ముగింపు సమావేశం వెంకెపల్లి సొసైటి ఫంక్షన్ హాల్‌లో ఐకేపీ ఏఎం చెన్నబోయిన కుమారస్వామి అధ్యక్షతన,జే ఏ సి చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య సంతోషిమాత మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వేంకేపల్లి సొసైటి చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి హాజరై మాట్లాడు తూ సైదాపూర్‌ను డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడంలో అందరు భాగస్వాములు కావాలని,మహిళలు, గ్రామస్థులు చైతన్య వంతమై డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలని అన్నారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ డ్రగ్స్ అమ్ముతున్నట్లూ సేవిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జాక్ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ,మాతృ మూర్తుల పై ఉందని డ్రగ్స్ పోరు యాత్రలో భాగస్వాములు అవుతున్న ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలిపారు. జాక్ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ నాలుగు రోజులుగా ఎండను సైతం లెక్క చేయకుండా సిసిలు,విఓఏలు, అధ్యక్షులు గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఏపీఎం చెన్నబోయిన కుమారస్వామి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రకు సహకరించిన విఓఏలు, అధ్యక్షులు,సెర్పు సిబ్బందికి కృత్ఞతలు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్ము రజిత మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రిటైర్డు ఎం ఈ ఓ లక్ష్మారెడ్డి,రిటైర్డు టీచర్ ద్యాగల సారయ్య టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.. చెప్యాల ప్రకాష్,మాట్ల వెంకటస్వామి, ఉప్పుల కుమారస్వామి, ఎదులపురం, తిరుపతి, జగదీష్, గాండ్ల పద్మ, శ్రీదేవిలు మాట్లాడుతూ గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావడం సంతోషకరమని అన్నారు. అంతకు ముందు డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రను కొత్త బస్టాండ్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించగా సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు,నినాదాలతో,ర్యాలీ సొసైటి వరకు తీశారు. ఇక్కడ సీసీలు ఉప్పుల దేవేందర్, అనపురం రమేశ్, రాదారపు పర్శరాములు, పురెళ్ళ శ్రీనివాస్ రెడ్డి, బైరి జమున, పూదరి రాజేశ్వరి,భాస్కర్ రెడ్డి, డాక్టర్ రాజు కుమార్, సీఓ కిషోర్,అకౌంటెంట్ గీత,సునయన, విఓఏలు సరిత, మమత,కనుకలక్ష్మి,యాదలక్ష్మి,శారద,కవిత,సువర్ణ,సుమలత,రజిత,రమ,శ్రీలత,స్వప్న, చంద్రకళ, నిర్మల, జ్యోతి, హేమలత,రేణుశ్రీ,వెంకటేష్,ప్రభాకర్,పోరు యాత్ర వాహన డ్రైవర్లు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో వర్షం రైతుల పాలిట శాపం



**జిల్లా ప్రతినిధి మే 4 (జనంసాక్షి):** కామారెడ్డి లో శనివారం సాయంత్రం అకాల వర్షం కురిసి రైతుల పాలిట శాపంగా మారింది. కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం వడగండ్ల తో కూడిన కుండపోత వర్షం కురిసింది. ఉరుముల మెరుపులతో వర్షం రాళ్ల వాన కురిసింది.

దీంతో రైతులు ఆందోళన చెందారు. అకాల వర్షం కురవడంతో ఎండిన వడ్లు కుప్ప చేసి 15 రోజులు దాటినా తూకం వేయక పోవడంతో వర్షానికి వడ్డు తడిసి రైతుల పాలిట శాపంగా మారిందని ప్రభుత్వం వడ్లు కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

### నగరపాలక సంస్థ ప్రజల నుండి
## అనూహ్య స్పందన..

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఎర్లీ బర్డ్ ఆఫర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ వర్తించే పథకానికి రామగుండం నగర ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తున్నది. శనివారం నాటికి రామగుండం నగర పాలక సంస్థ 47 .6 శాతం పన్ను వసూళ్లు సాధించి రాష్ట్రంలోని మునిసిపల్ కార్పొరేషన్ లన్నింటిలో మొదటి స్థానంలో కొనసాగుతున్నది. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ ఎర్లీ బర్డ్ ఆఫర్ ప్రకటించిననాటి నుండి ప్రతిరోజూ సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ పన్ను వసూళ్లు పెరిగేలా చైతన్య పరుస్తున్నారు.దీంతో నగర పాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను మొత్తం డిమాండ్ రూ 18 కోట్ల 94 లక్షలు కాగా సుమారు 9 కోట్ల రూపాయలకు పైగా ఇప్పటికే వసూలు అయింది. కాగా ఐదు శాతం రాయితీ పథకం ముగింపు గడువు మరో మూడు రోజుల్లో మే 7వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో త్వరపడి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పథకం సద్వినియోగం చేసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఒక ప్రకటనలో పన్ను చెల్లింపుదారులను కోరారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**పెద్ద కొడప్గల్ మే 04 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తాండ గ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఆదేశాల మేరకు రాబ్యా జైపాల్ కు 56,000, బర్దావల్ కమలాబాయి కి 37,000 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడప్గల్ సొసైటీ వైస్ చైర్మన్ గంగాగౌడ్, నాయకులు రసూల్ పటేల్, చాంద్ పాషా, రాంచందర్, శంకర్, రవీందర్, బాలరాజు, శ్రీను, బార్యా నాయక్, రంజిత్ నాయక్, దేబ్యా నాయక్, సుధార్ సింగ్, పాండు నాయక్, మోతీనాయక్, కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ.. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ



**పెద్ద కొడప్గల్ మే 04 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని అంజని గేటు వద్ద జాతీయ ప్రధాన 161 రహదారిపై వాహనదారులకు ఆదివారం ఎస్ఐ మహేందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ.. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ వాడాలని, రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని, మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని, వాహనానికి ముందు, వెనుక నంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.



## మండల కేంద్రంలో ఎల్ఓసి మంజూరు చేసిన ప్రభుత్వ వీప్

**కథలాపూర్, మే-4,( జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు అంబారీపేట గ్రామంలో సి ఎం ఆర్ ఫ్ ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, ఆరోగ్య సమస్యలతో సతమతమౌతున్న నిరుపేదలకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ గార్లు అందిస్తున్న సహాయానికి ధన్యవాదాలు.
ఈరోజు అంబారీపేట గ్రామంలో
చింత రాకేష్ -32,500/-
కనికారపు రాజేశం-42,500/-
ఆలకుంట లక్ష్మి-60,000/-
గార్లకు చెక్కులు పంపిని చేయడం జరిగింది.




## ఉత్తమ ప్రతిభకు అవార్డ్స్

**కమ్మర్పల్లి 4 మే (జనంసాక్షి)**
ఉత్తమ ప్రతిభ కనబరిచిన నృత్యకారులకు యాదగిరి లక్ష్మీ నరసింహ అవార్డ్స్, ప్రశంస పత్రాలు అందజేశారని నాట్య గురువు శిరీష తెలిపారు.ఆదివారం రోజున కీర్తి ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట కళావేదికపై నిర్వహించిన నాట్య పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ పరమేశ్వర నాట్య నిలయం విద్యార్థులు సుదీక్ష,భువనేశ్వరి, నమ్రత ,లరన్యా,భవ్య శ్రీ, రిషిత,చైత్ర, మిథీలాదేవి, మధుశ్రీ, రిషిప్రియ ,శివాని, మనస్విని,శ్రీ లాస్య,అక్షర లకు అవార్డ్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కీర్తి ఆర్ట్స్ అకాడమీ,నాట్య గురువు శిరీష కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాటేపల్లిలో ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ

**పెద్ద కొడప్గల్ మే 04 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ రేణుక ఎల్లమ్మ మాత బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఎల్లమ్మ ఆలయానికి బోనాలతో చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు, గ్రామస్తులు, బంధువులు పాల్గొన్నారు.



